

## గత పార్లమెంటు ఎన్నికల్లో ఐదు కోట్ల

# ఓట్ల తేడా

### రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ ఆరోపణ



**కెరటం న్యూస్, ఖమ్మం బ్యూరో**

దేశంలో ఎన్నికలు స్వచ్ఛంగా జరగాలి.. గత పార్లమెంటు ఎన్నికల్లో ఐదు కోట్ల ఓట్ల తేడాలు ఉన్నాయి.. వివిధ దశల్లో జరిగిన ఎన్నికలపై అనుమానాలు రేగిస్తున్నాయి.. రెండవ దశ పోలింగ్ లెక్కలు నేటికీ అందుబాటులోకి రాకపోవడం వెనక ఆంతర్యం ఏమిటి..అని ఖమ్మం సెమినార్లో ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారతదేశం డిజిటల్ విప్లవంలో ప్రపంచంలో ముందడుగు వేస్తోందని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా క్షణాల్లో రావలసిన డిజిటల్ ఎన్నికల ఫలితాలను రోజుల తరబడి పెండింగ్లో పెట్టి ప్రకటించడం పట్ల అనుమానించగా తప్పడం లేదన్నారు ప్రస్తుతం ఇటీవల ఒకే ఇంట్లో 400 ఓట్లు 500 ఓట్లు ఒకే వ్యక్తి అనేక నియోజకవర్గాల్లో ఓట్లు వేయడం లాంటి వాస్తవాలు వెల్లడి కావడం వెనక ఈ అంశానికి సంబంధించి అక్రమాలు జరిగినట్టుగా స్పష్టం అవుతుందన్నారు డిజిటల్ విప్లవం కాకముందు 2023 24 కన్నా ముందు ప్రతి ఎన్నికల్లో పోలింగ్ పూర్తయిన రోజు కానీ ఆ మరుసటి రోజు కానీ ఎలక్షన్ కమిషన్ లెక్కలను వివరించేదని పరకాల ప్రభాకర్ గుర్తు చేశారు డిజిటల్ ఏమో నడుస్తున్న నేటి రోజుల్లో క్షణాల్లో తేల్చాల్సిన లెక్కలను 11 రోజులు పడుతుందా అని ప్రశ్నించారు ఎలా ఆలస్యం చేయడంతోనే ప్రొఫెషనల్ ఫిగర్ కు ఫైనల్ ఫిగర్ కు మధ్య ఐదు కోట్ల ఓట్లు తేడాలు వచ్చాయని ఆయన అన్నారు 11 రోజులపాటు ఆలస్యంగా ప్రకటించిన పార్లమెంట్ ఎన్నికల లెక్కల్లో ఒక్కో రాష్ట్రంలో పెద్ద ఎత్తున తేడాలు వచ్చాయన్నారు ఒక్క శాతం తేడాతోనే ప్రభుత్వాలు మారే సందర్భాలు ఉండగా కొన్ని రాష్ట్రాల్లో 13% కొన్ని నియోజకవర్గాల్లో 12 15% 20% ఇలా రకరకాల తేడాలు వచ్చాయని ఇవన్నీ పార్లమెంట్ ఎన్నికల



ఫలితాలను తారుమారు చేశారని ఆయన అన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రొవిజినల్ ఫిగర్ కు ఫైనల్ ఫిగర్ కు మధ్య 12.58 % తేడా వచ్చిందన్నారు ఒరిస్సాలో 12.48 % ఓట్లు తేడా వచ్చాయన్నారు ఈ మార్పు ఫలితంగా భారతదేశంలో 79 స్థానాల్లో పార్లమెంటు ఎన్నికల ఫలితాలు అటు ఇటుగా మారిపోయాయన్నారు ఐదు కోట్ల ఓట్లు అదనంగా లేకపోతే ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం తాము సాధించిన 293 స్థానాల నుంచి 214 స్థానాలకే పరిమితం అయ్యేదని అన్నారు ఇదే పరిస్థితిలో నేడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ కూటమి ప్రస్తుతం ఉన్న 234 స్థానాల నుంచి 313 స్థానాలు దక్కించుకొని ఉండే అవకాశం ఉందన్నారు రెండవ దశలో అతిపెద్ద మ్యాజిక్ జరిగిందని దీనిని కనిపెట్టడం ఎవరికి సాధ్యం కాలేదు అన్నారు పోలింగ్ డేటా ఈరోజు వరకు వెబ్సైట్లో లేకపోవడం అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోందన్నారు ఇదే పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల ప్రచారంలో భారత ప్రధానమంత్రి విద్వేషపూరిత ప్రసంగాలు చేసిన ఎన్నికల కమిషన్ నోరు మెదపలేదన్నారు 110చోట్ల ప్రధానమంత్రి ప్రసంగాలు చేస్తే ఎలక్షన్ కమిషన్ బెల్లం కొట్టిన రాయిలా ఉందన్నారు ప్రముఖ వైద్యులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్ అధ్యక్షతన జరిగిన కంచె చేను మేస్తే సెమినార్లో సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, మాదినేని రమేష్, బండారు రమేష్, జర్నలిస్టులు చిర్ర రవి, వనం నాగయ్య, రవిమారుత్, డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్, రాజారావు, చిలకపత్తిని కనకయ్య, మన్నేపల్లి సుబ్బారావు, కవి మువ్వ శ్రీనివాసరావు, రాజకీయ విశ్లేషకులు ఐ వి రమణ రావు, కాకి భాస్కర్, న్యాయవాదులు, జర్నలిస్టులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు, కల్యాణ వెంకటేశ్వరరావు, డాక్టర్ స్వర్ణకుమారి, డాక్టర్ రెహనా బేగం, తదితరులు పాల్గొన్నారు. తొలుత ఆదివారం సాయంత్రం భక్త రామదాసు కళా క్షేత్రం లో ప్రత్యామ్నాయ పౌర సమూహం ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిషన్ "సర్" స్పెషల్ ఇంటెన్సివ్ రిజిస్ట్రేషన్ పేరుతో బీహార్లో 65 లక్షల ఓట్లు తొలగించటాన్ని నిరసిస్తూ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభకు అధ్యక్షత వహించిన డా. రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. ఖమ్మం వాసి ఈ రోజు గణపతి లడ్డును రూ.50 లక్షల పైన ఖరీదుకి కొనడం ఒక విషయమైతే గత నెల పాలస్తీనా ప్రజలకు మద్దతుగా ర్యాలీ జరగటం మరొక మంచి విషయం అన్నారు. ఖమ్మం ప్రజలు మానవతా విలువలు, ప్రజాస్వామ్య విలువలు పట్ల ఎప్పుడూ సరైన దృక్పథంతో నిలబడతారని చెప్పారు.